RNI No Tel / 2012 /4241

ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..

# హైదరాబాద్ ఎస్టేట్

తెలుగు దిన పత్రిక

THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER

hyderabadestate.co.in




సంపుటి -13 సంచిక - 418 | 08 బుధవారం జూలై 2026 | ఎడిటర్: బట్టు లక్ష్మీ నారాయణ | పేజీలు - 6 వెల రూ 5 /--

## ఈ నెల 9న సీఎం రేవంత్

# రైతు ఆశీర్వాద సభ...!

వర్షం కారణంగా గత నెల 30న ఖమ్మంలో జరగాల్సిన రైతు ఆశీర్వాద సభ రద్దైన విషయం తెలిసిందే. దీంతో ఈ నెల 9వ తేదీన సభను నిర్వహించేందుకు ఖమ్మం జిల్లా జగన్నాథపురంలో ఏర్పాట్లు చేస్తున్నారు. సభా స్థలం, హెలిప్యాడ్ ఏర్పాట్లను కలెక్టర్ దివాకర,సీపీ సునీల్ దత్ పరిశీలించి పనులను త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కతో చర్చించి 9న సభ నిర్వహణపై అధికారికంగా ప్రకటిస్తామని కలెక్టర్ తెలిపారు.



# నిరాడంబర నేత కొమ్మిడి నరసింహారెడ్డి కన్నుమూత..

## స్కూటరే ఆస్తిగా బతికిన మాజీ ఎమ్మెల్యే!



కాంగ్రెస్ నాయకుడు కొమ్మిడి నరసింహారెడ్డి (85) ఈ ఉదయం కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ తెల్లవారుజామున 5 గంటలకు తుదిశ్వాస విడిచారు. రెండుసార్లు ఎమ్మెల్యేగా పనిచేసినా సొంత ఇల్లు కూడా లేకుండా, ఒక పాత స్కూటర్ మినహా ఎలాంటి ఆస్తులు కూడబెట్టకుండా నిరాడంబరంగా జీవించిన ఆయన మృతి పట్ల రాజకీయ శ్రేణులు నివాళు లర్పిస్తున్నాయి. నరసింహారెడ్డి కేవలం 19 ఏళ్ల వయసులోనే 1962లో బ్రాహ్మణపల్లి సర్పంచ్‌గా ఎన్నికై ప్రజా జీవితాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత భువనగిరి సమితి అధ్యక్షుడిగా పనిచేశారు. 1978లో కాంగ్రెస్ తరపున భువనగిరి ఎమ్మెల్యేగా గెలిచిన ఆయన... 1983లో ఎన్టీఆర్ ప్రభంజనాన్ని తట్టుకొని రెండోసారి కూడా కాంగ్రెస్ నుంచే ఎమ్మెల్యేగా విజయం సాధించారు. ఉస్మానియా యూనివర్సిటీలో చదువుకునే రోజుల నుంచే రాజకీయాల్లో చురుగ్గా ఉన్న ఆయన... మాజీ సీఎం డాక్టర్ మర్రి చెన్నారెడ్డికి ప్రియశిష్యుడిగా మారి 1969 ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కీలక పాత్ర పోషించారు. తెలంగాణ సాగునీటి రంగంపై అపార అధ్యయనం చేసిన ఆయన, గోదావరి జలాలను మూసీ నదిలోకి మళ్లించి లక్ష ఎకరాలకు సాగునీరు అందించవచ్చని బ్లూప్రింట్లతో సహా ప్రతి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తూ నిరంతరం పోరాడారు. భువనగిరి ప్రాంత అభివృద్ధి కోసం సీసీఎంబీ ఏర్పాటుకు, అలాగే బీబీనగర్ నిమ్స్ అభివృద్ధికి ఆయన ఎంతో శ్రమించారు. నిమ్స్ పనులు ఆలస్యం కావడాన్ని నిరసిస్తూ తన వృద్ధాప్యంలోనూ ఆరోగ్యాన్ని లెక్కచేయకుండా ఆసుపత్రి ఎదుట నిరాహార దీక్ష చేయగా... అప్పటి ప్రభుత్వం స్పందించి రూ.60 కోట్ల నిధులు మంజూరు చేసింది.నిజాం పాలన, రజాకార్లకు వ్యతిరేకంగా పోరాడి ప్రాణాలర్పించిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు కొమ్మిడి కోదండరామిరెడ్డి ఈయనకు పెద్దన్న. ఆ పోరాట స్ఫూర్తితోనే నరసింహారెడ్డి కూడా భుజాన చిన్న సంచి, చేతిలో నోట్‌బుక్ పట్టుకుని జీవితాంతం ప్రజా సమస్యల పరిష్కారం కోసమే బతికారు.

## కేటీఆర్ కుమారుడు

# హిమాన్షుకు స్వల్ప గాయం..

## ఆసుపత్రికి కేసీఆర్



బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కుమారుడు, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మనవడు హిమాన్షు రావు ప్రమాదవశాత్తు గాయపడ్డాడు. నిన్న సాయంత్రం జిమ్‌లో వ్యాయామం చేస్తుండగా అతడి ముక్కుకు స్వల్ప గాయమైంది. దీంతో కుటుంబసభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం హైదరాబాద్‌లోని ఏఐజీ ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం వైద్యులు హిమాన్షుకు అవసరమైన చికిత్స అందిస్తున్నారు.

కుమారుడికి గాయమైందన్న సమాచారం అందుకున్న కేటీఆర్, బీఆర్ఎస్ సీనియర్ నేత టి. హరీశ్ రావుతో కలిసి వెంటనే ఆసుపత్రికి చేరుకున్నారు. హిమాన్షు ఆరోగ్య పరిస్థితిపై వారు వైద్యులను అడిగి ఆరా తీశారు. మనవడు గాయపడిన విషయం తెలిసిన వెంటనే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూడా పరామర్శించేందుకు ఆసుపత్రికి బయలుదేరారు.


కోలుకుంటున్నాను: హిమన్షు

తాను కోలుకుంటున్నానని హిమాన్షు 'ఎక్స్' వేదికగా తెలిపారు. చిన్నపాటి గాయం కావడంతో గత రాత్రి ఆసుపత్రిలో చేరానని తెలిపారు. పూర్తిగా కోలుకోవడానికి కొంత సమయం పడుతుందని వైద్యులు సూచించారని పేర్కొన్నారు. సోమవారం సాయంత్రం హిమాన్షుకు చిన్నపాటి గాయమైందని, ఆసుపత్రిలో చికిత్స కొనసాగుతోందని కేటీఆర్ కూడా సామాజిక మాధ్యమ వేదికగా వెల్లడించారు. హిమాన్షు ఆరోగ్యంపై ఆరా తీసిన వారికి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు.

## తెలంగాణలో రైతుల భూములపై

# భారీ కుట్ర జరుగుతోంది

## : ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్




తెలంగాణలో రైతులు, భూమి యజమానుల ఆస్తులపై భారీ కుట్ర జరుగుతోందని బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆర్థికంగా, భూమి హక్కుల పరంగా దెబ్బతీస్తోందని విమర్శించారు. ఒకవైపు, కాళేశ్వరం ప్రాజెక్టులో నీళ్లున్నా కన్నెపల్లి పంప్‌హౌస్ మోటార్లు ఆన్ చేయకుండా రైతుల పొలాలకు నీరు అందకుండా చేస్తున్నారని... మరోవైపు, భూభారతి పోర్టల్ ద్వారా అక్రమ భూమి బదిలీలు జరుపుతున్నారని ఆరోపించారు. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నడుస్తున్న ఈ పోర్టల్‌లో దాదాపు 22 వేల భూ బదిలీలు అక్రమంగా జరిగాయని, రైతులకు తెలియకుండానే వారి భూములు ఇతరులకు మార్చేశారని ప్రవీణ్ కుమార్ ఆరోపించారు. నిషేధిత జాబితా భూములు, అసైన్డ్ భూములు, ప్రభుత్వ భూములను కూడా సాఫ్ట్‌వేర్‌లో మార్పులు చేసి తమ ఇష్టానికి బదలాయించుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేసీఆర్ తెచ్చిన ధరణి పోర్టల్ బాగా పని చేస్తుండగా, కాంగ్రెస్ వచ్చాక భూమాఫియా రాజ్యం మొదలైందని విమర్శించారు. హైదరాబాద్ చుట్టుపక్కల భూకబ్జాలు పెరిగాయని, రైతుల ఆస్తులను కాపాడుకోవాలని ప్రజలకు పిలుపునిచ్చారు.

# సింగరేణికి మరో 2 బొగ్గు బ్లాక్‌ల కేటాయింపు..

## కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి ప్రకటన




సింగరేణికి మరో రెండు కీలక బొగ్గు బ్లాక్‌లు దక్కనున్నాయి. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్‌తో పాటు తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికి కేటాయిస్తున్నట్లు కేంద్ర బొగ్గు శాఖ మంత్రి జి. కిషన్‌రెడ్డి ప్రకటించారు. ఈ నిర్ణయం సంస్థ భవిష్యత్తుకు పెద్ద ఊరటనిస్తుందని చెప్పారు.

ఢిల్లీలో మంగళవారం మాట్లాడిన కిషన్ రెడ్డి సింగరేణికి కేంద్ర ప్రభుత్వం అన్ని విధాలా సహకరిస్తోందన్నారు. బొగ్గు ఉత్పత్తిని మరింత పెంచాల్సిన అవసరం ఉందని సూచించారు. ఒడిశాలోని నైనీ కోల్ బ్లాక్ సింగరేణికి దక్కేలా కేంద్రం చొరవ తీసుకుందని వెల్లడించారు. ఇతర రాష్ట్రాల్లో జరిగే బొగ్గు బ్లాక్‌ల వేలంలోనూ సింగరేణి పాల్గొనేలా తన వంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు.నైనీ కోల్ బ్లాక్‌లో మరో 35 ఏళ్లకు సరిపడా బొగ్గు నిల్వలు ఉన్నాయని కిషన్‌రెడ్డి చెప్పారు. దీని వల్ల సింగరేణికి సుమారు రూ.75 వేల కోట్ల ఆదాయం వచ్చే అవకాశం ఉందని అంచనా వేశారు. తెలంగాణలో లక్షలాది కుటుంబాల జీవనాధారం సింగరేణి అని పేర్కొన్నారు. తాడిచెర్ల-2 కోల్ బ్లాక్‌ను కూడా సింగరేణికే కేటాయించాలని కేంద్రం నిర్ణయం తీసుకుందని వెల్లడించారు. ఈ బ్లాక్‌తో సంస్థ కార్యకలాపాలు మరింత బలోపేతం అవుతాయన్నారు. భవిష్యత్తులో ఉత్పత్తి పెరగడానికి ఇది దోహదపడుతుందని తెలిపారు.

# కడియం శ్రీహరిపై రేవంత్ రెడ్డికి ఫిర్యాదు

## చేసిన కొండా సురేఖ



మంత్రి కొండా సురేఖ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి మధ్య ఆధిపత్య పోరు కాంగ్రెస్ పార్టీలో దుమారం రేపుతోంది. కడియం శ్రీహరిపై ఏకంగా సీఎం రేవంత్ రెడ్డికి కొండా సురేఖ ఫిర్యాదు చేయడం చర్చనీయాంశంగా మారింది. దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి అయిన తనకే కనీస సమాచారం ఇవ్వకుండా... ఆ శాఖ ఉన్నతాధికారులతో కడియం ఏకంగా అధికారిక సమీక్ష నిర్వహించారంటూ మంత్రి కొండా సురేఖ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ ప్రోటోకాల్ ఉల్లంఘనపై ఆమె నేరుగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి మూడు పేజీల లేఖ రాస్తూ అధికారికంగా ఫిర్యాదు చేశారు. కడియం శ్రీహరి ప్రభుత్వ పరిపాలనా విధానాలను, మంత్రిగా తన అధికార పరిధిని పూర్తిగా బేఖాతరు చేశారని ఆమె సీఎం దృష్టికి తీసుకెళ్లారు.దేవాదాయ శాఖకు సంబంధించిన పరిపాలన, కీలక నిర్ణయాలు, అధికారిక సమీక్షలన్నీ పూర్తిగా సంబంధిత శాఖా మంత్రి పరిధిలోకే వస్తాయని కొండా సురేఖ స్పష్టం చేశారు. కానీ, ఎమ్మెల్యే కడియం శ్రీహరి దేవాదాయ శాఖ డైరెక్టర్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులను పిలిపించుకుని... దేవాలయాల అభివృద్ధి, నిధుల కేటాయింపులు, మాస్టర్ ప్లాన్ల రూపకల్పన, భూముల పరిరక్షణ వంటి అంశాలపై సమీక్ష చేశారని లేఖలో మండిపడ్డారు. అంతేకాకుండా అధికారులకు డెడ్‌లైన్లు కూడా పెట్టడం పరిపాలనా పరంగా తీవ్ర అభ్యంతరకరమని, ఇది ప్రభుత్వ 'రూల్స్ ఆఫ్ బిజినెస్' స్ఫూర్తిని నిలువునా ఉల్లంఘించడమేనని తేల్చిచెప్పారు.రాజకీయాల్లో ఎంతో అనుభవం ఉన్న కడియం శ్రీహరికి... శాఖా పరమైన నిర్ణయాలు మంత్రి ఆధ్వర్యంలోనే జరగాలనే కనీస విషయం తెలియదా అని కొండా సురేఖ నిలదీశారు. తనను పూర్తిగా పక్కనపెట్టి ఇలాంటి సమీక్షలు చేయడం ప్రభుత్వ పరిపాలనా వ్యవస్థలో చెడు సంప్రదాయానికి దారితీస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ఇవి అధికార యంత్రాంగంలో తీవ్ర అయోమయానికి కారణమవుతాయన్నారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా, కడియం శ్రీహరి నుంచి వివరణ కోరాలని... అలాగే పార్టీ క్రమశిక్షణా కమిటీ ద్వారా విచారణ జరిపించి ఆయనపై తగిన చర్యలు తీసుకోవాలని సీఎం రేవంత్ రెడ్డిని కొండా సురేఖ కోరారు.

# కొమ్మిడి నర్సింహారెడ్డి మృతి పట్ల కేసీఆర్ విచారం



తొలిదశ తెలంగాణ ఉద్యమకారుడు, భువనగిరి మాజీ ఎమ్మెల్యే కొమ్మిడి నర్సింహారెడ్డి మరణం పట్ల బీఆర్ఎస్ అధినేత, మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సంతాపం ప్రకటించారు. రాజకీయాల్లో అత్యంత నిరాడంబరతకు, నీతి, నిజాయతీకి నిదర్శనంగా నిలిచిన ఒక గొప్ప ప్రజల మనిషిని మనం కోల్పోయామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజా సేవలో నర్సింహారెడ్డి చేసిన అపారమైన కృషిని ఈ సందర్భంగా కేసీఆర్ ప్రత్యేకంగా స్మరించుకున్నారు.భూదానోద్యమ సమయంలో తన సొంత వందలాది ఎకరాల భూములను పేదలకు పంచిపెట్టి నర్సింహారెడ్డి ఆదర్శంగా నిలిచారని కేసీఆర్ కొనియాడారు. 1969లో సాగిన తొలిదశ తెలంగాణ రాష్ట్ర సాధనోద్యమంలో చురుగ్గా పాల్గొనడమే కాకుండా... మూసీ నది పరిరక్షణ కోసం, తెలంగాణ ప్రాంతానికి గోదావరి నదీ జలాల సాధన కోసం ఆయన చివరి శ్వాస వరకు నిరంతరం కృషి చేశారని గుర్తుచేసుకున్నారు. తెలంగాణ సమాజానికి ఆయన చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుండిపోతాయన్నారు. నర్సింహారెడ్డి భౌతికంగా మన మధ్య లేకపోవడం తీరని లోటు అని అన్నారు. ఆయన మరణంతో శోకసముద్రంలో మునిగిపోయిన కుటుంబ సభ్యులకు కేసీఆర్ తన ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు.

RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
08 బుధవారం జూలై 2026

సూర్యాపేట జిల్లా కేంద్రంలోని స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ఎమ్మార్పీఎస్ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు మహాజన నేత మందకృష్ణ మాదిగ గారి 61 వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎమ్మార్పీఎస్ ఆవిర్భవించి 32 సంవత్సరాలు అయినందున ఎన్నో ఆటుపోట్లను ఎదుర్కొని మాన్యశ్రీ మందకృష్ణ మాదిగ గారి నేతృత్వంలో సుదీర్ఘ పోరాట ఫలితం ఎస్సీ వర్గీకరణ సాధించడం జరిగింది. దాని ఫలితంగా ఎస్సీలలోని 59 ఉపకులాలకు అట్టి పోరాట ఫలితం గౌరవ శ్రీ మందకృష్ణ మాదిగ గారి శ్రమ, పట్టుదల, కార్యదీక్ష అని ఈ సందర్భంగా పలువురు వక్తలు ఉద్యమ నేతలు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటాలు ఒక ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణకే కాకుండా ఎన్నో సామాజిక ఉద్యమాలు నిర్వహించిన ఘనకీర్తి మాణిశ్రీ మందకృష్ణ మాదిగ గారికి నేతృత్వంలో ఎమ్మార్పీఎస్ మరియు దాని అనుబంధ సంఘాలకు మాత్రమే దక్కుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సూర్యాపేట జిల్లా ఎంఆర్పిఎస్, ఎం ఎస్ పి ఇంచార్జ్ బచ్చలకూరి వెంకటేశ్వర్లు మాదిగ, ముఖ్యఅతిథి గార్ల తో పాటు ఎమ్మార్పీఎస్, ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సమన్వయకర్త గౌరవ శ్రీ చింతలపాటి చిన్న శ్రీరాములు మాదిగ, ఎమ్మార్పీఎస్,ఎం ఎస్ పి అనుబంధ సంఘాల సమన్వయకర్త మరియు ఎం ఎస్పీ జిల్లా అధ్యక్షులు యాతాకుల రాజయ్య మాదిగ, అధ్యక్షతన ఎమ్మార్పీఎస్ జెండాను ఆవిష్కరించారు. ఎమ్మార్పీఎస్, ఎం ఎ స్పి అనుబంధ సంఘాల ఉమ్మడి నల్గొండ జిల్లా సీనియర్ నాయకులు బోడ



శ్రీరాములు మాదిగ, గార్లతోపాటు చింత జాన్ విల్సన్ ఎం ఈ ఎఫ్ రాష్ట్ర కోశాధికారి, బొడ్డు విజయ్ కుమార్ మాదిగ, చెరుకుపల్లి సతీష్ మాదిగ, కిరణ్ మాదిగ, గోపి మాదిగ,తలారి సతీష్ మాదిగ, చింత సతీష్ మాదిగ వి హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు, వలపట్ల నాగయ్య మాదిగ వీ హెచ్ పి ఎస్,మరియు మాదిగ మహిళా సమాఖ్య నాయకురాళ్ళు లక్ష్మి మాదిగ, శారద

మాదిగల తో పాటు అన్ని అనుబంధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొని కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ గారికి 61 వ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.

దుర్గం వివేక్ ప్రేమ్ రత్నం
సబ్ ఎడిటర్.



# రూ.338 కోట్ల హ్యామ్ రోడ్లకు శ్రీకారం..

## ఇబ్రహీంపట్నం అభివృద్ధికి కొత్త దారి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 7:-
రంగారెడ్డి జిల్లా: ఇబ్రహీంపట్నం రహదారి మౌలిక సదుపాయాల అభివృద్ధికి మరో కీలక అడుగు పడింది. ఇబ్రహీంపట్నంలో రూ.338 కోట్ల వ్యయంతో ఇబ్రహీంపట్నం, మహేశ్వరం, మేడ్చల్, ఎల్బీనగర్ నియోజకవర్గాల్లో మొత్తం 149 కిలోమీటర్ల మేర 14 ఆధునిక హ్యామ్ (నూవీ) ఫోర్ లేన్ రహదారుల నిర్మాణ పనులకు రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి శంకుస్థాపన చేశారు.
ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్రవ్యాప్తంగా రూ.13,006 కోట్లతో 34 ప్యాకేజీల్లో 6,092 కి.మీ పొడవున 441 హ్యామ్ రహదారుల అభివృద్ధి చేపడుతున్నట్లు తెలిపారు. అత్యాధునిక ప్రమాణాలతో నిర్మితమవుతున్న ఈ రహదారులు ప్రజలకు సురక్షితమైన, వేగవంతమైన ప్రయాణాన్ని అందించడంతో పాటు ప్రాంతీయ అభివృద్ధి, పరిశ్రమలు, పెట్టుబడులు, ఉపాధి అవకాశాలకు ఊతమిస్తాయని పేర్కొన్నారు.
కార్యక్రమంలో పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఈటల రాజేందర్,



చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్ రెడ్డి రంగారెడ్డి, రోడ్ డెవలప్మెంట్ చైర్మన్ మల్ రెడ్డి రామ్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఈవీఎం గోడౌన్ భద్రతపై కలెక్టర్ ఆకస్మిక తనిఖీద

## ఎన్నికల సామగ్రి భద్రతను పరిశీలించిన కలెక్టర్ నారాయణ రెడ్డి

హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 7:-
రంగారెడ్డి జిల్లా: ఎన్నికల ప్రక్రియలో ఉపయోగించే ఈవీఎంల భద్రత, నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారిస్తూ జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి మంగళవారం రాజేంద్రనగర్‌లోని ఈవీఎం గోడౌన్‌ను సందర్శించారు. సాధారణ తనిఖీల్లో భాగంగా గోడౌన్‌లో భద్రపరిచిన ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు.
ఈ సందర్భంగా గోడౌన్‌కు అమర్చిన సీళ్లను తనిఖీ చేసి, బ్యాలెట్ యూనిట్లు, కంట్రోల్ యూనిట్లు, వీవీప్యాట్ యంత్రాలు, ఇతర ఎన్నికల సామగ్రి భద్రతా ప్రమాణాలకు అనుగుణంగా భద్రపరిచిన విధానాన్ని పరిశీలించారు. అలాగే గోడౌన్ వద్ద ఏర్పాటు చేసిన పోలీసు భద్రత, నిఘా వ్యవస్థ పనితీరును కూడా సమీక్షించారు.
ఎన్నికల సామగ్రి భద్రత విషయంలో ఎలాంటి నిర్లక్ష్యానికి తావులేకుండా అన్ని నిబంధనలను కచ్చితంగా పాటించాలని సంబంధిత అధికారులకు కలెక్టర్ సూచించినట్లు అధికారులు తెలిపారు. ఈ తనిఖీలో రాజేంద్రనగర్ ఆర్డీఓ,




తహశీల్దార్, వేర్‌హౌస్ ఇన్‌చార్జి రాములు, జిల్లా ఎన్నికల విభాగం అధికారులు, పోలీసు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల నియంత్రణకు అప్రమత్తంగా ఉండాలి: డాక్టర్ స్వర్ణ కుమారి





హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి జులై 7:-
రంగారెడ్డి జిల్లా: వర్షాకాలంలో సీజనల్ వ్యాధుల నివారణకు అన్ని ప్రభుత్వ ఆరోగ్య సంస్థలు అప్రమత్తంగా పనిచేయాలని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. స్వర్ణ కుమారి సూచించారు. మంగళవారం జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆమె మాట్లాడారు.
డెంగ్యూ, మలేరియా, చికున్‌గున్యా, వైరల్ జ్వరాలు, అతిసారం వంటి వ్యాధులను నియంత్రించేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని, ప్రతి వైద్యాధికారి తమ పరిధిలో వ్యాధుల పరిస్థితిని నిరంతరం పర్యవేక్షిస్తూ అనుమానిత కేసులను వెంటనే గుర్తించి చికిత్స అందించాలని ఆదేశించారు.
ప్రజల్లో సీజనల్ వ్యాధులపై అవగాహన పెంచాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, నీరు నిల్వ కాకుండా చూడడం, దోమల నివారణ చర్యలు చేపట్టడం, జ్వరం లేదా ఇతర లక్షణాలు కనిపిస్తే వెంటనే సమీప ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించాలని ప్రచారం నిర్వహించాలని సూచించారు.
ప్రభుత్వం అమలు చేస్తున్న సీజనల్ వ్యాధుల నివారణ కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ నిర్లక్ష్యం చేయరాదని, విధుల నిర్వహణలో అలసత్వం ప్రదర్శిస్తే సంబంధిత అధికారులపై శాఖాపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా క్షయవ్యాధి నియంత్రణ అధికారి డా. కళ్యాణ్ చక్రవర్తి, ఉప జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి డా. పూనమ్, జిల్లాలోని వైద్యాధికారులు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలి



హైదరాబాద్,జూలై 07: విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యను అభ్యసించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని కాచిగూడ మాజీ కార్పొరేటర్ కన్నె ఉమా రమేష్ యాదవ్ అన్నారు. ఆరె కటిక సూర్యవంశి సంఘ్ కాచిగూడ, ఇసామియాబజార్ ఆధ్వర్యంలో మంగళవారం అరెకటిక భవన్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిధిగా పాల్గొని విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్, నోట్ బుక్స్ పంపిణి చేశారు. విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదువుకోవాలని, అప్పుడే ఉన్నత శిఖరాలకు చేరుకోగలుగుతారని ఆమె సూచించారు. కార్యక్రమానికి సంఘం అధ్యక్షుడు హెచ్.రమేష్ కుమార్ అధ్యక్షత వహించి మాట్లాడుతూ... స్వర్గీయ ఎస్.గోపాలరావు స్మారకార్థం ఎస్ఎస్ సీ, ఇంటర్ లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన వారికి గోపాల్ రావు మెమోరియల్ మెరిట్ అవార్డ్స్ ను అందజేయనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సంఘం నేతలు జడ్. జ్ఞానేందర్ రాజు, శేఖర్, సాయి, నారాయణ, సతీష్, రఘునాథ్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎంఆర్ఎఫ్ చెక్కుల పంపిణీ





హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) అడ్డగూడూరు
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి మరియు తుంగతుర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ మందుల శామ్యూల్ సహాయ సహకారంతో అడ్డగూడూరు మండలం వెల్దేవి గ్రామంలో సిఎంఆర్ఎఫ్ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ కార్యక్రమం కోటమర్తి జలంధర్ 60000 రూ ఎస్.కె శేనాజీ భర్త జానీ 18000రూ సిఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేసిన వెల్దేవి గ్రామ సర్పంచ్ రాచకొండ రమేష్ గౌడ్ ఈ కార్యక్రమంలో వారితోపాటు గ్రామ శాఖ అధ్యక్షులు మంటిపల్లి గంగయ్య, మాజీ డైరెక్టర్ వార్డ్ మెంబర్స్ బోడ యాదగిరి, సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాచకొండ శ్రీను, చిలుకూరు వెంకన్న మరియు తదితరులు పాల్గొన్నారు.ద

# ఆర్టిఏ ఆఫీస్ పై దండయాత్ర



హైదరాబాద్ ఎస్టేట్ ప్రతినిధి ఇరిగి అశోక్
హైదరాబాద్ నగరంలోని ఖైరతాబాద్ ఆర్టిఏ కార్యాలయం వద్ద రవాణా శాఖ కార్మికుల ఆందోళన ఉద్రిక్తంగా మారింది . రవాణా వాహనాలపై తనిఖీల పేరుతో వేధింపులకు గురి చేస్తున్నారని ఆరోపిస్తూ ఇవాళ వాహనదారులు కార్మికుల సంఘాలు నేతలు కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆర్టిఏ కార్యాలయం వద్ద గేట్లను బద్దలు కొట్టి కార్యాలయంలోకి ప్రవేశించి నిరసన వ్యక్తం చేశారు. వాహన కార్మికులను అడ్డుకునేందుకు పోలీసులు ప్రయత్నించగా ఇరువర్గాల మధ్య నెట్టివేతలు వాగ్వాదం చోటుచేసుకునీ ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. చిన్నచిన్న ఉల్లంఘనలకే భారీ జరిమానాలు. రూ.10.వేల నుంచి 20. వేల వరకు భారీ జరిమానాలు విధిస్తున్నారని కార్మికులు ఆగ్రహం వ్యక్తం చేశారు రోజువారి సంపాదన పై ఆధారపడి జీవించే తమలాంటి వారికి ఇంత పెద్ద మొత్తంలో జరిమానాలు చెల్లించడం సాధ్యం కాదని వాపోయారు. తనిఖీల పేరుతో జరుగుతున్న వేధింపులను వెంటనే నిలిపివేయాలని జరిమానాలు మొత్తాన్ని తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కారణంగా ఖైరతాబాద్ ప్రధాన రహదారిపై కార్మికులు భారీ సంఖ్యలో రోడ్డుపైకి వచ్చి ధర్నా చేయడం జరిగింది. భారీ వాహనాలు రోడ్డుపై నిలిచిపోవడంతో తీవ్ర ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందిద

## ఆకుల మైలారం స్కూల్లో స్కూల్ టాపర్ గా నిలిచిన వైష్ణవి

హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 7
రంగారెడ్డి జిల్లా, కందుకూరు మండలం ఆకుల మైలారం గ్రామం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, అకులమైలరంలో పదవ తరగతిలో స్కూల్ టాపర్ గా కుమారి పొన్న బిక్షపతి కుమార్తె . వైష్ణవి కి గోర్తి ఈశ్వర ట్రస్ట్ వ్యవస్థాపకులు ఉషాబాల పవన్ కుమార్ గార్ల సహకారంతో 15 వేల రూపాయలు ఆర్థిక సహయం బూచి రెడ్డి . శ్రీనాథ్ రెడ్డి,అచ్చన సురేష్, రావుల సత్యం, అల్లం నిరంజన్,నీలకంఠం జగన్, జిట్టే ఆనంద్, మస్కు మహేందర్, దాసరి బాబు,గొర్తి ఈశ్వర ట్రస్ట్ బాధ్యులు అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా కుమారి వైష్ణవి ప్రశంసిస్తూ ఉపాధ్యాయ బృందం, గ్రామస్తులను అభినందిస్తున్నాము.




RNI No Tel / 2012 /4241
హైద్రాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
08 బుధవారం జూలై 2026

# తెలంగాణ సంపన్న రాష్ట్రమే : కేఎల్ఆర్

## ప్రపంచబ్యాంకు నివేదికపై కిచ్చెన్న హర్షం

## తెలంగాణ సహా దేశంలో 5రాష్ట్రాలు అగ్రస్థానం కెఎల్ఆర్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 07:)
ప్రపంచ బ్యాంకు నివేదిక ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో "తెలంగాణ సంపన్న' రాష్ట్రంగా ప్రకటించటంపై మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి హర్షం వ్యక్తం చేశారు.దేశంలో 5 రాష్ట్రాలు మాత్రమే అగ్రస్థానంలో నిలవగా... అట్టడుగు స్థానంలో బిహార్, యూపీ, జార్ఖండ్ నిలిచాయి.దేశ తలసరి ఆదాయం కంటే తెలంగాణ ఆదాయమే ఎక్కువగా ఉందని కేఎల్ఆర్ తెలిపారు. భారత్ తలసరి ఆదాయం రూ.2.63 లక్షలు ఉంటే మన రాష్ట్ర ఆదాయం రూ.5.15 లక్షలుగా ఉందని చెప్పారు.ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో తెలంగాణకు అగ్రస్థానం దక్కటం రాష్ట్ర ప్రజలకు ఇది గర్వకారణమని లక్ష్మారెడ్డి అన్నారు. ప్రపంచ బ్యాంకు నివేదికలో ఢిల్లీ, కర్ణాటక, తెలంగాణ, తమిళనాడు, గుజరాత్ రాష్ట్రాలకు ఎగువ మధ్యాదాయ ఆర్థిక వ్యవస్థలో చోటు దక్కింది.

# కాంగ్రెస్ పార్టీలో కి సీనియర్ జర్నలిస్ట్ శ్రీకాంత్ మూడు రంగుల కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన కేఎల్ఆర్



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 07:)
తుక్కుగూడ కార్యాలయంలో కిచ్చెన్నతో పలువురు భేటీ
పేద రోగులకు ఆపన్నహస్తంగా ముఖ్యమంత్రి సహాయ నిధి నిలుస్తుందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి అన్నారు. ఇవాళ తుక్కుగూడ కార్యాలయంలో నేదునూరు సహా పలు గ్రామాల ప్రజలకు సీఎంర్ఫ్ చెక్కులను అందజేశారు.
నాగారం గ్రామానికి సీనియర్ జర్నలిస్ట్ చిక్కిరి శ్రీకాంత్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ కు మూడు రంగుల కండువా కప్పి పార్టీకి ఆహ్వానించారు కేఎల్ఆర్ .
బడంగ్ పేట, అల్మాస్ గూడ సహా పలు ప్రాంతాల్లోని కాలనీల సమస్యలు పరిష్కరించాలని సీనియర్ నాయకులు నవారు మల్లారెడ్డి ఆధ్వర్యంలో కిచ్చెన్నగారిని కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మారెడ్డి మాట్లాడుతూ... కాలనీల్లో సమస్యల పరిష్కరం కోసం రూ.30కోట్లు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.
మహేశ్వరం నియోజకవర్గం వ్యాప్తంగా పలువురు నాయకులు, పలు సంఘాల నేతలు కేఎల్ఆర్ కలిశారు. వివిధ సమస్యలపై చర్చించారు.ఈ యొక్క కార్యక్రమంలో.. నాగారం మాజీ సర్పంచ్ కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం మండల్ మాజీ అధ్యక్షులు కావలి దశరథ మరియు నందు పల్లి గ్రామ సర్పంచ్ దేశపాగ నరసింహ వత్తుల నారాయణ. సీనియర్ జర్నలిస్ట్ వై యాదగిరి తదితరులు యొక్క కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది

# అనకాపల్లి రోటరీ ఐ హాస్పిటల్ ద్వారా కంటి ఆపరేషన్లు....




అనకాపల్లి వర్తక సంగం రోటరీ ఐ హాస్పిటల్ నందు డాక్టర్ విష్ణువర్ధన్ రెడ్డి చే 9 మందికి ఉచితంగా ఐ ఓ ఎల్ ఆపరేషన్లు చేయడం జరిగింది వీరికి మందులు కళ్ళజోళ్ళు ఉచితంగా ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో మందులు కళ్ళజోళ్ళు ఇవ్వటానికి రోటరీ సభ్యులు బిల్లపాటి కృష్ణకుమార్ ప్రముఖ బంగారు వ్యాపారవేత్త నుదుటపాటి తాతాజీ వీరిద్దరి చేతుల మీదగా ఆపరేషన్ చేయించుకున్న వారికి మందులు కళ్ళజోలు ఇవ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో రోటరీ ఐ హాస్పిటల్ చైర్మన్ బుద్ధ రమణాజి ,కో చైర్మన్ కే సతీష్ రోటరీ క్లబ్ సభ్యులు రాజేశ్వర ప్రసాద్ కే ఎల్ ఎం కుమార్ సరిపల్లి రాజేష్ సానా త్రినాధ్ సోమ సుందర్ కుష్వంత్ పాల్గొన్నారు.

# విజయవంతంగా రక్తదాన శిబిరం....







రోటరీ క్లబ్ అనకాపల్లి, లైన్స్ క్లబ్ అనకాపల్లి, ఇంటర్ విల్ క్లబ్ మరియు రెడ్ క్రాస్ సొసైటీ వారు కలిపి, విశాఖపట్నం రోటరీ బ్లడ్ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో శ్రీ సత్య సాయి మందిరంలో, బ్లడ్ డొనేషన్ క్యాప్ జరిగింది. కాలేజీ విద్యార్థులు మరియు రోటరీ సభ్యులు, లైన్స్ క్లబ్ సభ్యులు, బ్లడ్ డొనేట్ చేయడం జరిగినది. ఈ కార్యక్రమము సత్య సాయి మందిర్ నందు బ్లడ్ డొనేషన్ క్యాంప్ నిర్వహించడం జరిగినది. సుమారు 30 మంది స్టూడెంట్స్ మరియు రోటరీ క్లబ్ సభ్యులు, లైన్స్ క్లబ్ సభ్యులు బ్లడ్ ఇచ్చి ఉన్నారు. ఈ కార్యక్రమమునకు గుంపిన రమేష్ గుప్తా, రెడ్ క్రాస్ సొసైటీ చైర్మన్ డాక్టర్.జి.శేష్ కుమార్,రోటరీ ప్రెసిడెంట్ బొగ్గారపు సోమ సుందర రావు, రోటరీ సెక్రటరీ కుష్వంత్, ట్రెజరర్ శ్రీధరాల కృష్ణ మరియు రోటరీ సభ్యులు కే సతీష్, కే ఎల్ ఎన్ కుమార్, సానా త్రినాధరావు, బుద్ధ శ్రీనివాసరావు, బుద్ధ సత్యనారాయణ, బుద్ధ రమనాజీ లైన్స్ క్లబ్ ప్రెసిడెంట్ బొగ్గారపుఅప్పలరాజు సెక్రటరీ పిప్పల సత్య, మరియు అధిక సంఖ్యలో లైన్స్ క్లబ్ నెంబర్లు, రోటరీ క్లబ్ సభ్యులు పాల్గొన్న జరిగినది.

# జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం కల్పించాలి

## 10న రాష్ట్ర వ్యాప్తంగా ఆర్టీసీ అధికారులకు వినతులు



హైదరాబాద్, జూలై 07:
రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని కోరుతూ ఈనెల 10వ తేదీన "జర్నలిస్టుల వినతులు"అనే కార్యక్రమం చేపట్టనున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు మామిడి సోమయ్య, తన్నీరు శ్రీనివాస్ లు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం జర్నలిస్టులకు ఆర్టీసీ బస్ చార్జీల్లో 1/3 వంతు రాయితీ కల్పించినప్పటికి ఆర్టీసీ సంస్థ మాత్రం దాదాపు 50 శాతం చార్జీలు వసూలు చేస్తున్నారని, దీనివల్ల నిత్యం వార్తా సేకరణకు ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే జర్నలిస్టులకు భారమవుతుందని అన్నారు.
ప్రభుత్వం చాలా ఏళ్ళుగా జర్నలిస్టులకు ఆర్టీసీ బస్సుల్లో 1/3 రాయితీ పై ప్రయాణ సదుపాయం అమలు చేస్తుందని, అయితే ఇటీవల కాలంలో టోల్ ఫీజు, సర్వీస్ చార్జి పేరుతో మూడోవంతు చార్జీలను 50 శాతానికి పెంచారని తెలిపారు. పేరుకే 1/3 చార్జీలని, కానీ 50% చార్జీలు వసూలు చేస్తున్నారని అన్నారు. రాష్ట్రంలో అనేక మంది జర్నలిస్టులు సరైన వేతనాలు లేకపోయినప్పటికి జర్నలిజం వృత్తిలో కొనసాగుతూ ప్రభుత్వానికి, ప్రజలకు, ఆర్టీసీ సంస్థకు సేవలందిస్తున్నారని, అటువంటి జర్నలిస్టులు వార్తల సేకరణ కోసం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించాల్సి వస్తుందని, ఫలితంగా ఆర్టీసీ ప్రయాణ చార్జీల భారం విపరీతంగా పడుతుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్రవ్యాప్తంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించిన ప్రభుత్వం, ఆర్టీసీ సంస్థ...కొద్ది సంఖ్యలో ఉన్న జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించకపోవడం బాధాకరమని అన్నారు. జర్నలిస్టులకు ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించడం వల్ల ప్రభుత్వానికి, ఆర్టీసీ సంస్థకు పెద్ద ఆర్థిక భారమేమీ పడదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే జర్నలిస్టులకు అన్ని ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సదుపాయం కల్పించాలని వారు కోరారు.ఈ నెల 10వ తేదీన రాష్ట్ర రవాణా శాఖ మంత్రితో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ అధికారులకు అనగా ఆర్టీసీ వైస్ చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్లు, రీజినల్ మేనేజర్లు, డివిజనల్ మేనేజర్లు డిపో మేనేజర్లకు వినతి పత్రాలు ఇవ్వనున్నట్లు తెలిపారు.

# ఫీజులను నియంత్రించడంలో లోకేష్,బాబు విఫలమయ్యారు



హైదరాబాద్ ఎస్టేట్ (ప్రతినిధి) ఆంధ్రప్రదేశ్
గత ప్రభుత్వ మాదిరిగా ఫీజులను తరగతుల వారీగా ఎందుకు ఖరారు చేయడం లేదు.
కూటమిలో ఉన్న నేతలే ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల కళాశాలలు నడుపుతా ఉంటే చర్యలు ఏం తీసుకుంటారు.
చిలకలూరిపేట రాష్ట్రంలో ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఫీజులపై ఎటువంటి నియంత్రణ లేకుండా విద్యార్థుల తల్లిదండ్రుల దగ్గర నుంచి వేల రూపాయలు వసూలు చేస్తా ఉంటే కూటమి ప్రభుత్వం పట్టీ పట్టనట్లుగా వ్యవహరిస్తుందని గిరిజన సమాఖ్య రాష్ట్ర సహాయ కార్యదర్శి బి. శ్రీను నాయక్ అన్నారు. మంగళవారం ఆయన నివాస గృహంలో పాత్రికేయులతో మాట్లాడుతూ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ బాబు జూన్ నెలలో ఫీజుల నియంత్రణ పై అధ్యయనం చేసి ఖరారు చేస్తామని చెప్పి నేటికీ దాని ఊసే ఎత్తడం లేదని మండిపడ్డారు. కూటమిలో ఉన్నటువంటి భాష్యం విద్యాసంస్థల అధినేతకు రాజ్యసభ పదవి ఇచ్చారు నారాయణ విద్యాసంస్థల అధినేతకు పురపాలక శాఖ మంత్రిగా చేశారు. మరి కొంతమంది నేతలు యూనివర్సిటీలు నడుపుతున్నారు. అటువంటప్పుడు ఫీజులపై ఎటువంటి నియంత్రణ చేస్తారో అర్థం కాని పరిస్థితి ఉందని, బడుగు, బలహీన వర్గాలకు చెందినటువంటి విద్యార్థుల తల్లిదండ్రులు ఫీజుల నియంత్రణపై ఎదురుచూసే పరిస్థితి ఉందని, లోకేష్ బాబు ప్రకటనలకే పరిమితం కాకుండా ఫీజులపై ప్రత్యేకమైన జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాల, కళాశాలలకు గత ప్రభుత్వ మాదిరిగానే ఫీజులను ఖరారు చేయాలనికోరారు. ఈ నెలలో విడుదల చేస్తాననటువంటి తల్లికి వందనం ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఇస్తే బాగుంటుందని, దీని వలన ప్రభుత్వ పాఠశాలలకు విద్యార్థుల సంఖ్య పెరిగే అవకాశం ఉంది. డీఎస్సీ ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు వచ్చే పరిస్థితి ఉందన్నారు.

# దుబ్బచర్ల ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు



( హైదరాబాద్ ఎస్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 07:)
రంగారెడ్డి జిల్లా మహేశ్వరం మండలం దుబ్బచర్ల గ్రామంలో ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు మరియు మాదిగల దైవం మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు ఎమ్మెస్ పి మండల అధ్యక్షులు ఎర్ర కృష్ణ స్వగ్రామంలో ఆయన నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదిగ మాదిగ ఉపకులందరూ ఉమ్మడిగా కలిసికట్టుగా ఉంటే మనం ఏమైనా సాధించగలుగుతామని యువకులకు సూచనలు చేశారు ఇవాళ అన్ని పార్టీలలో ఉన్న సరే ఎమ్మార్పీఎస్ మన జాతిని తలెత్తుకునేలా చేసింది నేను మాదిగనే చెప్పే స్థాయికి తీసుకువచ్చిన నాయకులు మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలు మధు జండా ఆవిష్కరణ కార్యక్రమాలు ప్రతి గ్రామంలో చేయాలని ప్రతి సంవత్సరం విజయవంతంగా చేయాలని యువకులకు సూచించారు ఎమ్మార్పీఎస్ ఉద్యమం 30 ఏళ్ల తర్వాత వర్గీకరణ మందకృష్ణ సారథ్యంలో సాధ్యమైన తర్వాత ఆ పొలాలను మనము అనుభవించాలంటే విద్యకు దూరంగా వద్దు చదువులో వెనుకబాటు కావద్దు ఎలాంటి సమస్యలు అయినా మేము మీకు ఉన్నామని వాళ్లకు అండగా ఉంటామని ధైర్యాన్ని ఇచ్చారు ఉన్నత చదువులు చదివి మంచి ఉద్యోగాలు సంపాదించి వర్గీకరణ పొలాలను అందిపుచ్చుకోవాలని ఆయన సందర్భంగా మాట్లాడుతూ ఉన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఎర్ర కృష్ణ మాదిగ ఎంఎస్పి మండల అధ్యక్షులు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు ఎర్ర నవీన్ కుమార్ మాదిగ ఎర్ర జగన్ మాదిగ ఎమ్మార్పీఎస్ యూత్ అధ్యక్షులు నడ్డి సామ్యూల్ రాజ్ నడ్డి నరసింహ పొట్ట గళ్ళ అంబేద్కర్ రాణి వార్డు సభ్యులు నడ్డి నరేష్ నడ్డి జగదీష్ నడి గోపాల్ ఎర్ర యాదగిరి ఎర్ర మనీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# దిబ్బపాలెం గ్రామాన్ని సందర్శించిన..... సుందరపు





అచ్యుతాపురం మండలం దిబ్బపాలెం గ్రామంతో పాటు ఎస్సీజెడ్ ప్రాంతాన్ని ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ , ఆంధ్రప్రదేశ్ రోడ్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావులు పరిశీలించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్ మాట్లాడుతూ, ఎస్సీజెడ్ఏపీఐఐసీ పరిధిలోని దిబ్బపాలెం గ్రామంలో డ్రైనేజీలలో గత కొంతకాలంగా వర్షపు నీరు నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్న సమస్యను గుర్తించి తక్షణమే జేసీబీలతో డ్రైనేజీల శుభ్రపరిచే పనులను ప్రారంభించామని అంతే కాకుండా నిల్వ ఉన్న నీరు ఎస్టీపిల ద్వారా చెరువులోకి సక్రమంగా వెళ్లేలా ప్రణాళికలు చేపట్టామని చెప్పారు.సబ్ స్టేషన్ నిర్మాణానికి కూడా శంకుస్థాపన చేశామని,రెండు నెలల్లో అది కూడా పూర్తవుతుందన్నారు.
ఈ అభివృద్ధి కార్యక్రమాలకు సహకరిస్తున్న భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ కి, ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి, ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.
అనంతరం దిబ్బపాలెం గ్రామంలోని కళ్యాణ మండపాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే, సుందరపు విజయకుమార్ రోడ్డు డెవలప్మెంట్ చైర్మన్ ప్రగడ నాగేశ్వరరావు మరింత అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు అందుబాటులోకి తీసుకువస్తామని హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు పాల్గొన్నారు...

RNI No Tel/2012/4241
హైద్రాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
08 బుధవారం జూలై 2026

# హయాత్‌నగర్‌లో విస్తృత వాహనాల తనిఖీలు

## ప్రజల భద్రతే లక్ష్యంగా పోలీసులు ప్రత్యేక డ్రైవ్






హైద్రాబాద్ ఎస్టేట్ ప్రతినిధి
హయాత్‌నగర్ సర్కిల్ పరిధిలో పోలీసులు విస్తృత స్థాయిలో వాహనాల తనిఖీలు నిర్వహించారు. వనస్థలిపురం ఏసీపీ కాశీరెడ్డి ఆధ్వర్యంలో, హయాత్‌నగర్ సీఐ చింత శంకరయ్య నేతృత్వంలో చేపట్టిన ఈ ప్రత్యేక తనిఖీల్లో ఎస్సై లక్ష్మీనారాయణ, ఎస్సై అరుణ్ తదితర పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.
తనిఖీల సందర్భంగా ద్విచక్ర, నాలుగు చక్రాల వాహనాల పత్రాలు, డ్రైవింగ్ లైసెన్స్, ఇన్సూరెన్స్, రిజిస్ట్రేషన్, కాలుష్య నియంత్రణ (పీ యు సి ) సర్టిఫికెట్లు పరిశీలించారు. అనుమానాస్పదంగా సంచరిస్తున్న వాహనాలను ప్రత్యేకంగా తనిఖీ చేసి, నిబంధనలు ఉల్లంఘించిన వాహనదారులపై మోటారు వాహన చట్టం ప్రకారం చర్యలు తీసుకున్నారు.
ఈ సందర్భంగా పోలీసులు వాహనదారులకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించారు. తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, కారులో ప్రయాణించే వారు సీట్‌బెల్ట్ వినియోగించాలని, మద్యం సేవించి వాహనాలు నడపరాదని, అధిక వేగం ప్రాణాంతకమని సూచించారు.
నేరాల నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని ఇటువంటి ప్రత్యేక తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని అధికారులు తెలిపారు. ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ పోలీసులకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# సైనికుల సేవలను దేశం ఎప్పటికీ మరువబోదు

## మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి,

## – ఆర్మీ జవాన్‌కు ఘన నివాళి



సైనికుల సేవలను దేశం ఎప్పటికీ మరువబోదని భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి అన్నారు. హనుమకొండ జిల్లా శాయంపేట మండలం మైలారం గ్రామానికి చెందిన ఆర్మీ జవాన్ అరికిళ్ల ప్రవీణ్ ఏడాది మాసిక కార్యక్రమాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి జవాన్ ప్రవీణ్ విగ్రహాన్ని ఆవిష్కరించి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశ సరిహద్దుల్లో ప్రాణాలను సైతం లెక్కచేయకుండా విధులు నిర్వర్తించిన సైనికుల త్యాగాలు చిరస్మరణీయమన్నారు. అరికిళ్ల ప్రవీణ్ యువతకు ఆదర్శమని, ఇలాంటి వారిని సమాజం ఎప్పటికీ గౌరవించాల్సిన బాధ్యత ఉందన్నారు. అనంతరం జవాన్ కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ, వారి కుటుంబానికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జవాన్ తల్లిదండ్రులు అరికిళ్ల చేరాలు, భద్రమ్మ, జవాన్ సోదరుడు మాజీ సర్పంచ్ ప్రసాద్, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు,, కుటుంబ సభ్యులు, యువకులు, పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రవీణ్ కు ఘనంగా. నివాళులర్పించారు.


# సబితా ఇంద్ర రెడ్డి చొరువతో CMRF చెక్కును తాతిరెడ్డి ఇన్నారెడ్డి అందజేయడం జరిగింది

హైదరాబాద్ స్టేట్ రంగారెడ్డి ప్రతినిధి కృష్ణ చారి జులై 7
రంగారెడ్డి జిల్లా కందుకూరు మండలం బొచ్చుపల్లి గ్రామం తాతిరెడ్డి ఇన్నారెడ్డి కి 52,500 అందజేయడం జరిగింది
గౌరవ ఎమ్మెల్యే సబితా ఇంద్ర రెడ్డి గారికి కృతజ్ఞతలు తెలియజేశారు
ఈ కార్యక్రమంలో బాచుపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు దువ్వాసి నరసింహ, మాజీ సర్పంచ్ యాలాల శ్రీనివాస్, మాజీ ఎంపిటిసి గుండాల సురేష్,
ఉపాధ్యక్షులు ఎగిరిశెట్టి రాజు బీసీ సెల్ అధ్యక్షులు ఎగిరిశెట్టి భాస్కర్,కపాటి అంజి రెడ్డి గారు, దొడ్డ కీర్తి కుమార్ రెడ్డి, ఎర్ర ప్రభు,ఎర్ర శ్రీనివాస్, ఇస్తారి శ్రీనివాస్, మద్దెల గోపాల్,ఎర్ర కిరణ్, తాతిరెడ్డి ప్రకాష్ రెడ్డి ఈ కార్యక్రమంలో
బాచుపల్లి గ్రామపంచాయతీ ఉపసర్పంచ్
కుమ్మరి నరేష్ ఎగిరిశెట్టి సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు చేదోడు వాదోడుగా చేయూతని అందిస్తుందని ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు.



# చేనేత సంఘంలో తొమ్మిది స్థానాలకు ఏకగ్రీవం...!






శాయంపేట నవారు, షతరంజి చేనేత పారిశ్రామిక సహకార ఉత్పత్తి విక్రయ సంఘంలో సోమవారంతో ఎన్నికల ఉపసంహరణ గడువు ముగిసింది.పాలక వర్గంలో ఇద్దరు మహిళలు,7 పురుషులకు గాను మొత్తం 10 నామినేషన్ లు వచ్చినాయి.కాగా ఒక్కరు విత్ డ్రా చేసుకోగా మొత్తం 9 స్థానాలకు ఏకగ్రీవం అయినట్లు ఎన్నికల అధికారి రవీంద్ర తెలిపారు.

# గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ మాదిగ హక్కుల దండోరాకన్వీనర్‌గా తాళ్లపల్లి రవీందర్

మాదిగ హక్కుల సాధన, సామాజిక న్యాయం, రాజ్యాంగబద్ధ హక్కుల పరిరక్షణ కోసం నిరంతరం పోరాడుతున్న మాదిగ హక్కుల దండోరా సంస్థలో గ్రేటర్ వరంగల్ కార్పొరేషన్ కన్వీనర్‌గా తాళ్లపల్లి రవీందర్ (జెకే)నియమితులయ్యారు.మాదిహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు రేగుంట సునీల్ మాదిగ ఆదేశాల మేరకు హనుమకొండ సంఘం కార్యాలయంలో సోమవారం సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ రవీందర్ కు నియామక పత్రాన్ని అందజేశారు. గ్రామ స్థాయి నుంచి పట్టణ స్థాయి వరకు మాదిగల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి, హక్కుల సాధన కోసం కట్టుదిట్టమైన పోరాటం చేస్తున్నందుకు 58 డివిజన్ వడ్డేపల్లికి చెందిన రవీందర్ నియమించినట్లు రామకృష్ణ తెలిపారు. గ్రేటర్ వరంగల్ పరిధిలో మాదిగల హక్కులు, ఉపాధి, విద్య, రాజకీయ ప్రాతినిధ్యం, సామాజిక గౌరవం కోసం అంకితభావంతో పనిచేస్తానని, మాదిగ హక్కుల దండోరా సంస్థను క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేస్తానని రవీందర్ తెలిపారు. తన నియమకానికి సహకరించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు .



# రాంనగర్ లో సీనాప్స్ ఇనిస్ట్యూట్ ప్రారంభం.

విద్య వ్యవస్థలో కొత్త అధ్యయనాన్ని కి తెరలేపుతూ రాంనగర్లో ఐఐటి, నీట్ కోచింగ్ కు గాను సినాప్స్ ఇనిస్ట్యూట్ ను ప్రారంభించినట్లు సీనియర్ ఫిజిక్స్ అధ్యాపకుడు ప్రభాకర్ తెలిపారు. ట్రై సిటీలలో నీట్, ఐఐటి కోసం సాయంత్రం 6 నుండి 9 వరకు, ఉదయం 8 నుంచి సాయంత్రం 6 వరకు ఫుల్ టైం, పార్ట్ టైం బ్యాచ్ లను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ ఇన్స్టిట్యూట్లో అత్యధిక అనుభవజ్ఞులైన లెక్చరర్ల చేత విద్య బోధన సులభతరం అయ్యేలాగా ఉంటుందని, అనుభవం గల అధ్యాపకుల చే స్టడీ అవర్స్,క్లాస్ అవర్స్ నిర్వహిస్తామని తెలిపారు. సీనియర్ కెమిస్ట్రీ అధ్యాపకుడు వినయ్ చంద్ర, బయాలజీ సీనియర్ అద్యాపకుడు లెనిన్ బాబు లచే బోధన కొనసాగుతుందని ప్రభాకర్ తెలిపారు.




# ప్రైవేట్ మరియు కార్పొరేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీని నియంత్రించాలి

## – ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ)ఆధ్వర్యంలో గ్రీవెన్స్ లో ఆర్డీఓ కు వినతిపత్రం,

## – వినతిపత్రం అందజేస్తున్న వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్,



( వరంగల్ జిల్లా నర్సంపేటలోని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో సోమవారం జరిగిన గ్రీవెన్స్ లో ప్రైవేటు పాఠశాలలో విధ్యార్థులకు వసతులు కల్పించాలని, ఫీజుల వసూళ్లు నియంత్రించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ (ఎన్జీఓ) నేషనల్ చైర్మన్ అయిలినేని శ్రీనివాస్ రావు ఆదేశాల మేరకు ఎన్ హెచ్ ఆర్ సి (ఎన్జీఓ) ప్రతినిధుల ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఇంచార్జ్ మరియు వరంగల్ జిల్లా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ ఆర్డీఓ ఉమారాణి కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా చైర్మన్ డ్యాగల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో ఫీజుల నియంత్రణకు డి ఎఫ్ ఆర్ సి
సమావేశమై 2026-27 విద్యా సంవత్సరం ఫీజుల నిర్ధారణ చేయాలన్నారు. ప్రతి పాఠశాలలో అకౌంట్ ఆడిట్ మరియు సొసైటీ టెస్ట్ ల ఆడిట్లను ఆర్డీవో స్థాయి జుడిషియల్ అధికారుల ద్వారా చేయించాలని అన్నారు. డి ఎఫ్ ఆర్ సి సమావేశ అనంతరం పాఠశాలల ఫీజుల వివరాలను పత్రిక, మీడియా ముఖంగా ప్రకటించాలని పాఠశాలల ఫీజు రసీదులలో విద్యాశాఖ రిజిస్ట్రేషన్ నెంబర్ సొసైటీ ట్రస్ట్ రిజిస్ట్రేషన్ నెంబర్ మరియు పాఠశాలల్లో కల్పించే సేవలను బట్టి ఫీజుల వివరాలను ఉంచే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే విద్యా హక్కు చట్టం 2009 ప్రకారం 25% సీట్లను వెనుకబడిన తరగతుల వారికి కేటాయించాలని అన్నారు. పాఠశాలల భవన నిర్మాణ రక్షణ చర్యలు, క్రీడా ప్రాంగణం మరియు ప్రయోగశాలలు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం అమలు అయ్యే విధంగా డివిజన్ మరియు మండల విద్యాశాఖ అధికారులు పేరెంట్ కమిటీలు మరియు జిల్లా విద్యాశాఖ అధికారుల పర్యవేక్షణలో జరగాలని అన్నారు, అంతే కాకుండా మోటార్ వెహికల్ చట్టం ప్రకారం స్కూల్ బస్సుల ఫిట్ నెస్ వాటి వివరాలు పేరెంట్ కమిటీలకు వివరించాలని అన్నారు. అలాగే స్కూల్ యాజమాన్యాలు తమ తమ పాఠశాలల యూనిఫామ్, స్టేషనరీ, సిలబస్ పుస్తకాలు యాజమాన్యం లేదా వారి అనుచరుల పర్యవేక్షణలో విక్రయిస్తే పాఠశాల అనుమతిని రద్దు చేస్తూ ఆస్తులను పూర్తిగా జప్తు చేసి ప్రభుత్వ పరిధిలోకి తీసుకోవాలని సూచించారు. ఆంధ్రప్రదేశ్ విద్యా చట్టం 1982 మరియు దాని నియమాలు 1993 పాఠశాల విద్యా నియంత్రణ మరియు పర్యవేక్షణ కమిషన్ (సవరణ) చట్టం 2019 విద్యా హక్కు చట్టం 2009 వినియోగదారుల రక్షణ చట్టం 2019 ప్రకారం పాఠశాలలకు సరైన ఖాతాలను నిర్వహించాలని మరియు అన్ని ఫీజుల చెల్లింపులకు అన్ని వివరాలతో కూడిన రసీదులు జారీ చేయాలని అన్నారు. అధిక ఫీజుల చెల్లింపు వివాదాల పరిష్కారానికి విద్యాశాఖ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సహకార శాఖ ద్వారా ఆడిట్ ప్రతి సంవత్సరం ప్రైవేటు మరియు కార్పొరేట్ స్కూల్స్ లో నిర్వహించాలని టీచర్స్ మరియు పేరెంట్స్ మీటింగ్ ప్రతి నెలలో విధిగా ఒకరోజు నిర్వహించాలని ఇందులో విద్యార్థుల చదువులపై సమీక్ష జరిపించాలని చదువులో కొంత వెనుకబడిన విద్యార్థులకు ప్రత్యేక దృష్టితో వారు చదువుల పట్ల ఆసక్తి కలిగేలా ప్రోత్సహించాలని అన్నారు. ముఖ్యంగా పాఠ్యపుస్తకాలు విద్యార్థుల యూనిఫామ్ లు తల్లిదండ్రులు కొనుగోలు చేసుకోవాలని చెప్పాలని అన్నారు. పుస్తకాలు, యూనిఫామ్ ల ద్వారా ప్రస్తుతం ప్రైవేటు పాఠశాలలు ఇష్టారాజ్యంగా పుస్తకాలు, యూనిఫామ్ లను వ్యాపారంగా మార్చి లబ్ధి పొందుతున్నారని దీనిపట్ల జిల్లా కలెక్టర్ తో పాటు విద్యాశాఖ అధికారులు కఠిన చర్యలు తీసుకోవాలని డ్యాగల శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సెక్రెటరీ మండల శ్రీనివాస్, జిల్లా కౌన్సిల్ మెంబర్ మద్దెల శ్యాం కుమార్, నర్సంపేట టౌన్ సెక్రటరీ గాండ్ల శ్రీనివాస్ లు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత మెగా కంటి వైద్య శిబిరం




జీవీఎంసీ 84వ వార్డులో సిరసపల్లి గ్రామం జిల్లా ప్రజా పరిషత్ స్కూల్ లో మాజీ ఎంపీటీసీ సిరసపల్లి సన్యాసిరావు , మరియు గ్రామ పెద్దలు వారి ఆధ్యర్యంలో ఉచిత కంటి వైద్యశిభిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరం లో 66 మంది కంటి రోగులను పరీక్షలు చేసి కంటి ఆపరేషన్ కొరకు 20 మందిని శంకర్ ఫౌండేషన్ కంటి ఆసుపత్రికి ప్రత్యేక బస్సులో తరలించారు,మిగిలినవారికి ఉచిత కంటి మందులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో సిరసపల్లి సన్యాసిరావు , మాజీ కార్పొరేటర్ మదంశెట్టి చిన్నతల్లి నీలాబాబు , మాజీ సర్పంచ్ కసిరెడ్డి సత్యనారాయణ , గవర సురేష్,దానాపోయిన శ్రీనివాసురావు ,చుచుకొండ రమణ మరియు గ్రామ పెద్దలు ,శంకర్ ఫౌండేషన్ ఆప్తలమిక్ ఆఫీసర్ గంగాధర్ , శంకర్ ఫౌండేషన్ క్యాంపు మేనేజర్ ఎం అరుణ్ కుమార్,నర్సింగ్ స్టాఫ్ వనజ మరియు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
తెలుగు దిన పత్రిక
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
hyderabadestate.co.in



# జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కంట్రోల్ రూమ్ సీఐ రమణయ్య

అనకాపల్లి జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ నూతన సీఐ గా బాధ్యతలు చేపట్టిన బండి రమణయ్య సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయన ఎస్పీ కి పూల మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. 2009 బ్యాచ్‌కు చెందిన రమణయ్య ఇప్పటివరకు అనకాపల్లి కోర్టు మానిటరింగ్ సెల్ ఎస్సై గా విధులు నిర్వహించారు. ఇటీవల ఆయన పదోన్నతి పొంది, జిల్లా పోలీస్ కంట్రోల్ రూమ్ సీఐగా బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా నూతన సీఐ రమణయ్య కి అభినందనలు తెలియజేస్తూ పలు కీలక సూచనలు చేశారు. పోలీస్ కంట్రోల్ రూమ్ అనేది ప్రజలకు, పోలీస్ శాఖకు మధ్య అత్యంత కీలకమైన వారధి గా పనిచేయాలని ఎస్పీ స్పష్టం చేశారు.

ప్రజల నుండి వచ్చే ఫిర్యాదులు, అత్యవసర కాల్స్ పై కంట్రోల్ రూమ్ సిబ్బంది తక్షణమే స్పందించి, క్షేత్రస్థాయిలోని పోలీసులను అప్రమత్తం చేయాలన్నారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, నేరాల నియంత్రణకు కంట్రోల్ రూమ్ నిరంతరం అప్రమత్తంగా ఉంటూ సాంకేతికతను సమర్థవంతంగా ఉపయోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నూతన సీఐ రమణయ్య మాట్లాడుతూ... ఎస్పీ ఆదేశాల మేరకు జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణకు, ప్రజలకు మెరుగైన సేవలందించేందుకు కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతరం శ్రమిస్తానని నిబద్ధతను చాటారు.



# ప్రజా ఫిర్యాదులు ఏడు రోజుల్లో న్యాయం జరగాలి.... అనకాపల్లి ఎస్పీ తుహిన్ సిన్హా





బాధితుల ముఖంలో నవ్వే పోలీసు వ్యవస్థకు అసలైన కొలమానమని అనకాపల్లి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా స్పష్టం చేశారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించిన 'ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక' కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి బాధితులు తరలివచ్చారు. ఎస్పీ స్వయంగా బాధితులతో ముఖాముఖి మాట్లాడి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ రోజటి వేదికలో మొత్తం 38 ఫిర్యాదులను స్వీకరించారు. వచ్చిన 38 ఫిర్యాదులలో ఎక్కువగా ఈ క్రింది సమస్యలపైనే ప్రజలు ఆశ్రయించారు: సివిల్ వివాదాలు: భూ తగాదాలు, ఆస్తి గొడవలు, ఆర్థిక మోసాలు. కుటుంబ సమస్యలు: భార్యాభర్తల వేధింపులు, గృహ కలహాలు. ఇతరాలు: శాంతిభద్రతలు మరియు పౌర సమస్యలు. ఫిర్యాదులను పరిశీలించిన ఎస్పీ, అక్కడికక్కడే సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులతో ఫోన్‌లో మాట్లాడి కఠిన ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఫిర్యాదుపై గరిష్ఠంగా వారం రోజుల్లోపు విచారణ పూర్తి చేసి బాధితుడికి న్యాయం చేయాలి. ఎలాంటి ఒత్తిళ్లకు లొంగకుండా, కేవలం నిజాల ఆధారంగా పారదర్శకంగా దర్యాప్తు జరగాలి. స్టేషన్‌లో కేసు ఏ దశలో ఉందో బాధితులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ వారిలో నమ్మకం నింపాలి. విచారణ ముగిసిన వెంటనే తీసుకున్న చర్యలపై పూర్తి నివేదికను జిల్లా కార్యాలయానికి పంపాలి.

ముఖ్యంగా మహిళల రక్షణ, భద్రత విషయంలో ఎలాంటి అలసత్వాన్ని సహించేది లేదు. మహిళలను, సామాన్యులను మోసగించే వారిపై చట్టపరంగా ఉక్కుపాదం మోపుతాం. బాధితులు ధైర్యంగా ముందుకు వచ్చి తమ సమస్యలను తెలియజేయవచ్చు. మీకు అండగా నిలవడానికి జిల్లా పోలీసు యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది. ఈ కార్యక్రమంలో జిల్లా అదనపు ఎస్పీ ఎల్. మోహన రావు, ఎస్సై శ్రీనివాస రావు, జిల్లా పోలీసు కార్యాలయ సిబ్బంది మరియు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి – ఎస్ఎఫ్ఐ డిమాండ్







ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో అనకాపల్లి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట విద్యార్థులతో కలిసి భారీ ధర్నా నిర్వహించారు. అనంతరం జిల్లా కలెక్టర్‌కు విద్యార్థుల సమస్యలపై వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ అనకాపల్లి జిల్లా అధ్యక్షుడు ఎం. బాలాజీ మాట్లాడుతూ, రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్‌లో ఉన్న రూ. 6,400 కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అలాగే సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు ప్రస్తుతం అందిస్తున్న రూ. 1,600 మెస్ ఛార్జీలను రూ. 3,000కు పెంచాలని, విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు కలిగిస్తున్న ఎఫ్ఆర్ఎస్ విధానాన్ని వెంటనే రద్దు చేయాలని, పీజీ విద్యార్థులకు శాపంగా మారిన జీవో నెం. 77ను రద్దు చేయాలని కోరారు. అదేవిధంగా, అనకాపల్లి జిల్లా కేంద్రంలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల ఏర్పాటు చేయాలని, నక్కపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు సొంత భవనం నిర్మించాలని, 'నాడునేడు' కింద అసంపూర్తిగా నిలిచిపోయిన పాఠశాల భవన నిర్మాణ పనులను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. అంతేకాకుండా బీసీ, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ హాస్టళ్లలో కనీస మౌలిక సదుపాయాలు కల్పించాలని, అద్దె భవనాల్లో కొనసాగుతున్న అన్ని సంక్షేమ హాస్టళ్లకు సొంత భవనాలు నిర్మించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ సమస్యలన్నింటిపై రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి పేద విద్యార్థులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు. రాష్ట్ర విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ విద్యార్థుల సమస్యల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, అనకాపల్లి జిల్లాలో విద్యార్థులు అనేక సమస్యల మధ్య చదువును కొనసాగిస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు, విద్యార్థులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాబు జగ్జీవన్ రాం 78వ వర్ధంతి వేడుకలు

## మాజీ ఎమ్మెల్సీ బుద్ధ నాగ జగదీష్

అణగారిన వర్గాలవారికి బాబు జగ్జీవన్ రామ్ 78వ వర్ధంతి వేడుకలు గవరపాలెం అరుంధతి నగరంలో ఉన్న విగ్రహానికి మాజీ ఎమ్మెల్సీ తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బుద్ధ నాగ జగదీశ్వరరావు పూలమాలవేసి ఘనమైన నివాళులర్పించారు. ఈ సందర్భంగా నాగ జగదీష్ మాట్లాడుతూ సామాజిక న్యాయసాధనకు బడుగు బలహీన వర్గాల సాధికారతకు, సమాన అవకాశాలు కలిగిన సమసమాజం నిర్మాణానికి జీవితాంతం అంకితభావంతో కృషిచేసి కేంద్ర ప్రభుత్వంలో 30 సంవత్సరాలుగా మంత్రివర్యులుగా పనిచేసిన మహనీయులు బాబు జగ్జీవన్ రామ్. వ్యవసాయ మంత్రిగా దేశంలో వ్యవసాయ రంగంలో హరిత విప్లానికి బలమైన పునాది వేసి, ఆహార భద్రతా సాధనలో విశిష్ట పాత్ర పోషించిన దూరదృష్ట గల నాయకుడు ఆయన వర్ధంతి సందర్భంగా స్ఫూర్తిదాయక సేవలను స్మరించుకుంటూ ఘనమైన నివాళులు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అర్పించారు. ఈ కార్యక్రమంలో కాండ్రేగుల సత్యనారాయణ కుప్పిలి జగన్ బోడి వెంకటరావు పొలిమేర నాయుడు డివివి అప్పారావు మల్ల గణేష్ బుద్ధ శ్రీను



కొమ్మోజి రామకృష్ణ కాండ్రేగుల రవీంద్ర పెట్ల సత్యనారాయణ పెట్ల చిన్న పులి రాజు పులి నాగేశ్వరరావు కోరుబిల్లి మహాలక్ష్మి నాయుడు కొణతాల బాల యల్లపు కన్నాజి కొణతాల త్రినాధ దాడి వేణు పెట్ల మోనో తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు గ్రామీణ పేదరిక నిర్మూలన పై వ్యాసరచన పోటీలు....





అంతర్జాతీయ సహకార వారోత్సవాలలో భాగంగా స్థానిక ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో విద్యార్థులకు "సహకార సంఘాల ద్వారా గ్రామీణ పేదరిక నిర్మూలన" అనే అంశం పై వ్యాసరచన పోటీలను నిర్వహించారు.

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ బి ఎస్ సాగర్ మాట్లాడుతూ ఈ వ్యాస రచన పోటిలో పాల్గొనడం వలన విధ్యార్థుల యొక్క నైపుణ్యాలు మెరుగు పడతాయని తెలియజేసిరి. అదేవిధంగా సహకార సంఘాల యొక్క ప్రాముఖ్యత ను గురించి తెలుసుకొని గ్రామీణ ప్రాంత ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని పిలుపునిచ్చిరి.

పై కార్యక్రమం శ్రీ గౌరీ రైతు సంఘం బ్యాంకు వారి ఆధ్వర్యంలో జరిగినది. ఈ కార్యక్రమమునకు ముఖ్య అతిథిగా సంఘం అధ్యక్షులు కర్రీ మహాలక్ష్మి నాయుడు, సంఘం డైరెక్టర్లు యల్లప్ప శ్రీనివాసరావు మరియు కాండ్రేగుల నూకేశ్వరరావు మరియు సహకార శాఖ అధికారులు అసిస్టెంట్ రిజిస్టర్ ఆఫ్ కోపరేటివ్ సొసైటీ వి. జ్యోతిశ్వరరావు , వి వి సత్య కుమార్, బి. రామకృష్ణ, పి వి ఎస్ శాస్త్రి, ఎన్ మురళీకృష్ణ మరియు ఉన్నతాధికారాలు అధికారులు పాల్గొన్నారు. సంఘ సెక్రటరీ, కళాశాల పర్యవేక్షకారాలు పి అనురాధ మరియు కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

# ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా ఉచిత రేబీస్ టీకాలు



ప్రపంచ జూనోసిస్ దినోత్సవం సందర్భంగా సోమవారం గాంధీనగర్ ఏరియా వెటర్నరీ ఆసుపత్రిలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆధ్వర్యంలో ఉచిత రేబీస్ టీకాల శిబిరం నిర్వహించబడింది. ఈ కార్యక్రమాన్ని ఏరియా వెటర్నరీ హాస్పిటల్, అనకాపల్లి డా. చి. గణేష్, ఉప సంచాలకులు, అసిస్టెంట్ డైరెక్టర్ డా. బి. సౌజన్య ఆధ్వర్యంలో డా. పి. రాజేష్, డా. బి. పృథ్వి సమన్వయంతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లిలోని ఏ ఎం ఏ ఎల్ కళాశాలలో బి. వొకేషనల్ డెయిరీయింగ్ అండ్ యానిమల్ హస్బెండ్రీ కోర్సు అభ్యసిస్తున్న విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. జంతువుల ద్వారా మనుషులకు సంక్రమించే వ్యాధులపై, ముఖ్యంగా రేబీస్ నివారణ మరియు టీకాల ప్రాముఖ్యతపై నిర్వహించిన అవగాహన కార్యక్రమాన్ని వారు ఆసక్తిగా వీక్షించి, ప్రాయోగిక పరిజ్ఞానాన్ని పొందారు. విద్యార్థుల భాగస్వామ్యం ద్వారా సమాజంలో ప్రజారోగ్యం, పశు సంక్షేమం మరియు జూనోటిక్ వ్యాధుల నివారణపై అవగాహన మరింత పెంపొందుతుందని నిర్వాహకులు తెలిపారు.

# పశువుల రవాణా అరికట్టాలి...



జిల్లాలో పశువుల రవాణా హింసాత్మకంగా జరుగుతుందని దీనిని అరికట్టుటకు చర్యలు చేపట్టాలని ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు " జీవ బంధు " లోగిశ రామకృష్ణ కోరారు. ఈ మేరకు సోమవారం అనకాపల్లి డి ఎస్ పి జి ఆర్ ఆర్ మోహన్, జిల్లా పశు సంవర్ధక అధికారి డాక్టర్ గణేశ్ లను కలిసి ఫిర్యాదు చేశారు. గో మాత చిత్రపటం తో కూడిన క్యాలెండర్ లను అందచేశారు. ఈ సందర్భంగా లోగిస రామకృష్ణ మాట్లాడుతూ అనకాపల్లి జిల్లాలో హైవే మీదుగా సామర్లకోట, కాకినాడ, హైదరాబాద్, చెన్నై లో ఉన్న పశువధ శాలలకు విలువైన పశుసంపద తరలి పోతుంది అని, ఎటువంటి కేసులు నమోదు కావడం లేదని, వెంటనే కేసులు నమోదు కు చర్యలు చేపట్టాలని జిల్లా, డివిజన్, మండల స్థాయిలో జంతు సంక్షేమ కమిటీ లు ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ గో సంరక్షణ సమాఖ్య రాష్ట్ర కార్యదర్శిలు కె వి ఆర్ సత్యనారాయణ, భీమపల్లి సంధ్యారాణి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, దళిత బంధు బోని గణేశ్, అనకాపల్లి జిల్లా గో సంరక్షణ సమాఖ్య అధ్యక్షుడు మర్రా అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

RNI No Tel / 2012 /4241
ప్రతి అక్షరం.. ప్రజల పక్షం..
హైదరాబాద్ ఎస్టేట్
THE LARGEST CIRCULATED TELUGU NEWS PAPER
తెలుగు దిన పత్రిక
hyderabadestate.co.in
08 బుధవారం జూలై 2026

## విజయ్ సేతుపతి వల్లే ఆ పాత్రలో మెప్పించా

### : ఐశ్వర్య రాజేశ్



హీరోయిన్ ఐశ్వర్య రాజేశ్, వైవిధ్యమైన పాత్రలతో తనకంటూ ఒక ప్రత్యేక గుర్తింపు తెచ్చుకుంది. ఇటీవల 'సంక్రాంతికి వస్తున్నాం' చిత్రంతో ఐశ్వర్య ఘన విజయాన్ని అందుకుంది. తిరువీర్ సరసన నటించిన 'ఓ సుకుమారి' సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. భరత్ దర్శన్ దర్శకత్వంలో గంగా ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్‌పై మహేశ్వర్ రెడ్డి మూలి నిర్మించిన ఈ చిత్రం జూలై 17న థియేటర్లలోకి రానుంది. ఈ సినిమా ప్రమోషన్స్ ఇంటర్వ్యూలో ఐశ్వర్య తన కెరీర్ ఆరంభంలో ఎదురైన ఒక ఆసక్తికరమైన సాహసాన్ని గుర్తుచేసుకుంది. తనకు కేవలం 22 ఏళ్ల వయసు ఉన్నప్పుడే 'కా పే రణసింగం' (వైఫ్ ఆఫ్ రణసింగం) అనే చిత్రంలో ఇద్దరు పిల్లల తల్లిగా నటించానని ఆమె వెల్లడించింది. కెరీర్ పతనం అవుతుందేమోనన్న భయాలున్న ఆ చిన్న వయసులో, అంతటి బరువైన పాత్రను చేయడానికి హీరో విజయ్ సేతుపతి తనకు కొండంత అండగా నిలిచారని తెలిపింది. ఆ పాత్రను తాను సమర్థవంతంగా పోషించగలనని విజయ్ సేతుపతి నమ్మడమే కాకుండా, సెట్స్‌లో హావభావాలు ఎలా పండించాలో దగ్గరుండి నేర్పించారని ఐశ్వర్య చెప్పింది. విజయ్ సేతుపతి వంటి గొప్ప నటుడి ప్రోత్సాహం వల్లే ఆ పాత్రలో మెప్పించగలిగానని తెలిపింది.

## వేగం అందుకున్న వెంకీ–అనిల్ సినిమా..

### సెట్స్‌లోకి వెంకటేశ్



వెంకటేశ్, నందమూరి కళ్యాణ్‌రామ్ కలిసి నటిస్తున్న కొత్త సినిమా షూటింగ్ వేగం అందుకుంది. దర్శకుడు అనిల్ రావిపూడి తెరకెక్కిస్తున్న ఈ చిత్రంలో కీలక షెడ్యూల్ ప్రారంభమైంది. దీంట్లో పాల్గొనేందుకు వెంకటేశ్ తాజాగా సెట్స్‌లో అడుగుపెట్టారు. ప్రస్తుతం ప్రత్యేకంగా నిర్మించిన భారీ సెట్‌లో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ ఎపిసోడ్లలో వెంకటేశ్‌తో పాటు నందమూరి కల్యాణ్‌రామ్, కీర్తి సురేశ్, కృతి శెట్టి కూడా పాల్గొంటున్నారు. ఇటీవల కల్యాణ్‌రామ్ పుట్టినరోజును చిత్రబృందం సెట్స్‌లోనే జరుపుకొంది. అదే సందర్భంగా సినిమాలో ఆయన ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను విడుదల చేసి, 2027 సంక్రాంతికి సినిమా విడుదల కానుందని ప్రకటించింది. ఇటీవల ఈ సినిమా పేరుతో నకిలీ కాస్టింగ్ కాల్ సోషల్ మీడియాలో చక్కర్లు కొట్టడంతో నిర్మాతలు హెచ్చరిక జారీ చేశారు. అధికారిక సోషల్ మీడియా ఖాతాల ద్వారా వచ్చే ప్రకటనలను మాత్రమే నమ్మాలని, వ్యక్తిగత వివరాలు లేదా డబ్బు ఎట్టి పరిస్థితుల్లోనూ ఎవరికీ ఇవ్వొద్దని స్పష్టం చేశారు. కొద్ది రోజుల క్రితమే ఈ సినిమా పూజా కార్యక్రమాలతో ప్రారంభమైంది. ఈ చిత్రంలో కీర్తి సురేశ్, కృతి శెట్టి కథానాయికలుగా నటిస్తున్నారు. జాతీయ అవార్డు గ్రహీత జీవీ ప్రకాశ్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. వెంకటేశ్‌తో అనిల్ రావిపూడికి ఇది ఐదో సినిమా. ఇప్పటికే 'ఎఫ్2', 'ఎఫ్3', 'సంక్రాంతికి వస్తున్నాం', 'మన శంకర వరప్రసాద్ గారు' వంటి విజయాల తర్వాత మరోసారి ఇద్దరూ చేతులు కలిపారు. కల్యాణ్‌రామ్‌తో అనిల్‌కు ఇది రెండో చిత్రం. గతంలో వీరి కాంబినేషన్‌లో వచ్చిన 'పటాస్' మంచి విజయం సాధించింది. ఈ చిత్రాన్ని అన్ని వయసుల ప్రేక్షకులను ఆకట్టుకునే కుటుంబ వినోద కథగా రూపొందిస్తున్నట్లు సినీ వర్గాలు చెబుతున్నాయి. హాస్యం, భావోద్వేగాలు, వినోదానికి సమాన ప్రాధాన్యం ఉండేలా అనిల్ రావిపూడి తన శైలిలో సినిమాను తెరకెక్కిస్తున్నట్లు సమాచారం.

## కొడుకు కోసం సినిమాల ఎంపికను మార్చుకున్న కాజల్ అగర్వాల్!



స్టార్ హీరోయిన్ కాజల్ అగర్వాల్ పెళ్లి, మాతృత్వం తర్వాత కూడా తన సినీ ప్రయాణాన్ని విజయవంతంగా కొనసాగిస్తోంది. అయితే తల్లి అయిన తర్వాత సినిమాల ఎంపికలో తన ఆలోచనా విధానం పూర్తిగా మారిపోయిందని ఆమె తాజాగా వెల్లడించింది. ప్రస్తుతం 'ది ఇండియా స్టోరీ'తో పాటు ప్రతిష్ఠాత్మక పాన్ ఇండియా చిత్రం 'రామాయణ' షూటింగ్‌లతో బిజీగా ఉన్న కాజల్... తన కొడుకు నీల్ పెద్దయ్యాక తన సినిమాలు చూసి గర్వంగా చెప్పుకునేలా ఉండే స్క్రిప్ట్‌లను ఎంచుకుంటున్నట్లు తెలిపింది. కమర్షియల్ అంశాల కంటే బలమైన పాత్రలు, సందేశాత్మక చిత్రాలకే ప్రాధాన్యత ఇస్తున్నట్లు చెప్పింది. చేతన్ డీకే దర్శకత్వంలో రూపొందుతున్న 'ది ఇండియా స్టోరీ'లో కాజల్ పవర్‌ఫుల్ లాయర్ పాత్రలో కనిపించనుంది. శ్రేయస్ తల్పడే కీలక పాత్ర పోషిస్తున్న ఈ చిత్రం జూలై 24న విడుదల కానుంది. కల్తీ ఆహారం, పురుగుమందుల ప్రభావం నేపథ్యంలో సాగే ఈ కథ విన్నాక... ఒక తల్లిగా తన ఇంట్లో వాడే ఆహార పదార్థాల విషయంలో మరింత జాగ్రత్తలు తీసుకోవడం ప్రారంభించానని కాజల్ పేర్కొంది. మరోవైపు, నితేష్ తివారీ దర్శకత్వంలో రణ్‌బీర్ కపూర్, సాయిపల్లవి, యశ్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కుతున్న 'రామాయణ'లో కాజల్ మండోదరి పాత్ర పోషిస్తోంది. తన కుమారుడు నీల్‌కు చిన్నప్పటి నుంచే రామాయణ కథలంటే ఇష్టమని, అయితే అతనికి శ్రీరాముడి కంటే రావణుడి పాత్రే ఎక్కువ ఇష్టమని నవ్వుతూ చెప్పింది. 'రామాయణ' రెండో భాగం విడుదలయ్యే సమయానికి నీల్‌కు ఐదేళ్లు వస్తాయని, థియేటర్‌లో వాడు చూసే మొదటి సినిమా ఇదే అవుతుందని కాజల్ ఆనందం వ్యక్తం చేసింది.

## యాక్షన్ మోడ్‌లోకి మెగాస్టార్..

## హైదరాబాద్‌లో 'మెగా158' భారీ ఫైట్ సీక్వెన్స్ షురూ






మెగాస్టార్ చిరంజీవి తన 158వ సినిమా కోసం యాక్షన్ మోడ్‌లోకి ప్రవేశించారు. దర్శకుడు బాబీ కొల్లితో ఆయన చేస్తున్న ఈ ప్రాజెక్టులో ఓ భారీ యాక్షన్ ఘట్టం చిత్రీకరణ మొదలైంది. ప్రస్తుతం హైదరాబాద్‌లో జరుగుతున్న రెండో షెడ్యూల్‌లో భాగంగా ప్రముఖ స్టంట్ మాస్టర్లు రామ్–లక్ష్మణ్ సారథ్యంలో ఈ ఫైట్ సీక్వెన్స్‌ను చిత్రీకరిస్తున్నట్లు ఇండస్ట్రీ వర్గాల సమాచారం. ఈ యాక్షన్ ఘట్టాలు ప్రేక్షకులకు వింటేజ్ చిరంజీవిని గుర్తుకు తెచ్చేలా ఉంటాయని చిత్ర యూనిట్ చెబుతోంది.

'మెగా158' (వర్కింగ్ టైటిల్) రెండో షెడ్యూల్ జూన్ 22న హైదరాబాద్‌లో ప్రారంభమైన సంగతి తెలిసిందే. దీనిపై నిర్మాణ సంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ గతంలోనే ప్రకటన విడుదల చేసింది. "పొల్లాచ్చి అందాల నుంచి మరో భారీ ఘట్టంలోకి అడుగుపెట్టాం. మెగాస్టార్ ప్రతి షాట్‌ను ఓ ఉత్సవంగా మారుస్తున్నారు" అని పేర్కొంది. అంతకుముందు తమిళనాడులోని పొల్లాచ్చిలో తొలి షెడ్యూల్‌ను చిత్ర బృందం విజయవంతంగా పూర్తి చేసింది. ఈ షెడ్యూల్‌లో చిరంజీవితో పాటు ఇతర ప్రధాన తారాగణంపై కీలక సన్నివేశాలను చిత్రీకరించారు. 'వాల్తేరు వీరయ్య' వంటి బ్లాక్‌బస్టర్ విజయం తర్వాత చిరంజీవి, బాబీ కాంబినేషన్‌లో వస్తున్న రెండో సినిమా కావడంతో దీనిపై భారీ అంచనాలు నెలకొన్నాయి. ఇటీవల యువనటి అనస్వరా రాజన్‌ను చిత్ర బృందంలోకి అధికారికంగా స్వాగతించారు. ఈ చిత్రానికి తమన్ సంగీతం అందిస్తుండగా, 'జైలర్' ఫేమ్ విజయ్ కార్తీక్ కణ్ణన్ సినిమాటోగ్రాఫర్‌గా పనిచేస్తున్నారు. కొల్లా అవినాశ్ ఆర్ట్ డైరెక్టర్‌గా, ఆంటోనీ రూబెన్ ఎడిటర్‌గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. గత ఏడాది చిరంజీవి పుట్టినరోజున ఈ చిత్రాన్ని అధికారికంగా ప్రకటించారు. ఈ పాత్ర కోసం చిరంజీవి జిమ్‌లో తీవ్రంగా శ్రమిస్తున్న వీడియోను పంచుకుని అభిమానులను ఉత్సాహపరిచారు. 'ది బ్లేడ్ దట్ సెట్ ది బ్లడీ బెంచ్‌మార్క్' అనే ట్యాగ్‌లైన్‌తో విడుదల చేసిన అనౌన్స్‌మెంట్ పోస్టర్ సినిమాపై అంచనాలను మరింత పెంచింది.

## న్యూయార్క్ వైబ్స్‌లో క్యాజువల్ అవతార్ & ఐశ్వర్య రాజేష్ లుక్ వైరల్





సౌత్ ఇండియన్ సినిమా పవర్‌హౌస్ పర్‌ఫార్మర్ ఐశ్వర్య రాజేష్.. కేవలం నటనతోనే కాకుండా తన స్టైలిష్ లుక్స్‌తోనూ నెటిజన్లను ఫిదా చేస్తోంది. తాజాగా న్యూయార్క్ వీధుల్లో ఆమె దిగిన కొన్ని స్టన్నింగ్ ఫొటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో విపరీతంగా వైరల్ అవుతున్నాయి. గ్లోబల్ అప్పీల్, డౌన్–టు–ఎర్త్ చార్మ్‌తో న్యూయార్క్ బ్యాక్‌డ్రాప్‌లో ఐశ్వర్య ఇచ్చిన క్యాజువల్ చిక్ పోజులు ఫ్యాన్స్‌కు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయి. ఆ అదిరిపోయే లుక్ విశేషాలు మీకోసం. అదిరిపోయే డ్రెస్.. ట్రెండీ యాక్సెసరీస్: న్యూయార్క్ వీధుల్లో ఐశ్వర్య రాజేష్ ధరించిన అవుట్‌ఫిట్ ప్రస్తుతం ఫ్యాషన్ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది. ఆమె 'అసూస్ డిజైన్ ' బ్రాండ్‌కు చెందిన 'క్రోచెట్ బార్డోట్ మిడి డ్రెస్' వేసుకుంది. ఈ డ్రెస్‌కు ఉన్న బ్లాక్ నెట్టెడ్ బాడీ సెక్షన్, దానికి మ్యాచ్ చేస్తూ వచ్చిన పింక్ అండ్ గ్రీన్ ఫ్లోరల్ ప్రింటెడ్ లైట్ వెయిట్ స్కర్ట్ లుక్ చాలా యూనిక్‌గా ఉంది. ఇక దీనికి తోడు స్టైలిష్ బ్లాక్ ఓవల్ సన్‌గ్లాసెస్, చేతిలో వైట్ స్ట్రక్చరల్ షోల్డర్ బ్యాగ్, కాళ్లకు సింపుల్ స్నీకర్స్ వేసుకుని ఐశ్వర్య పక్కా మోడ్రన్ గర్ల్‌లా మెరిసిపోతోంది. చాఁజవతీఅంవఎవత్ న్యూయార్క్ వీధుల్లో గ్లామర్ మెరుపులు: గాలికి ఎగురుతున్న జుట్టుతో, ఎలాంటి హంగూ ఆర్భాటం లేని ఎఫర్ట్‌లెస్ స్టైల్‌తో ఐశ్వర్య రాజేష్ న్యూయార్క్ ట్రాఫిక్ లైట్స్, అక్కడి వైబ్రంట్ సిటీ వాతావరణం మధ్య నడుచుకుంటూ వెళ్తుంటే రోడ్డుపై వెళ్లేవారంతా అలా చూస్తూ ఉండిపోయారు. ఇక ఒక చేతిని జుట్టులో పెట్టుకుని ఆమె ఇచ్చిన కాన్ఫిడెంట్ క్యాజువల్ పోజ్.. ఆమెలోని స్టార్ పవర్‌ను, గ్లోబల్ గ్లామర్‌ను స్పష్టంగా చూపిస్తోంది. ప్రస్తుతం ఈ క్యాండిడ్ మూమెంట్స్ ఇంటర్నెట్‌ను షేక్ చేస్తున్నాయి. టెలివిజన్ యాంకర్ నుండి పవర్‌హౌస్ స్టార్ వరకు: కెరీర్ మొదట్లో టెలివిజన్ యాంకర్‌గా, రియాలిటీ షో కంటెస్టెంట్‌గా ప్రయాణం మొదలుపెట్టిన ఐశ్వర్య రాజేష్.. అట్టకత్తి, కాకా ముట్టై సినిమాలతో నటిగా తన విశ్వరూపం చూపించింది. ఆ సినిమాలకు బెస్ట్ యాక్ట్రెస్‌గా తమిళనాడు స్టేట్ అవార్డు కూడా అందుకుంది. ఇక ఆ తర్వాత వడ చెన్నై, కణా సినిమాలతో వర్సటైల్ యాక్ట్రెస్‌గా గుర్తింపు తెచ్చుకుంది. కేవలం తమిళంలోనే కాకుండా తెలుగు, మలయాళ, హిందీ భాషల్లో నటిస్తూ దూసుకుపోతోంది. క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఐశ్వర్య: గత ఏడాది 'సంక్రాంతికి వస్తున్నాం' మూవీతో మంచి సక్సెస్ అందుకున్న ఈ బ్యూటీ.. చేతినిండా క్రేజీ ప్రాజెక్టులతో ఫుల్ బిజీగా ఉంది. హీరో తిరువీర్ సరసన ఆమె నటిస్తున్న 'ఓ..! సుకుమారి'తో పాటు, పోస్ట్ ప్రొడక్షన్ దశలో ఉన్న 'మహేంద్రగిరి వరాహి' సినిమాలు త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానున్నాయి. ఇక వీటితో పాటే కిచ్చా సుదీప్, విక్రాంత్‌లతో కలిసి ఆమె నటిస్తున్న మోస్ట్ అవేటెడ్ క్రైమ్ థ్రిల్లర్ 'అండర్–18', అలాగే కరుప్పర్ నగరం, ఉత్తరకాండ వంటి సినిమాలు కూడా లైన్లో ఉన్నాయి. గ్లోబల్ రేంజ్‌లో ఐశ్వర్య క్రేజ్ నటనకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూనే, ఇటు గ్లామర్ పరంగానూ ఐశ్వర్య రాజేష్ రోజురోజుకూ తన రేంజ్‌ను పెంచేసుకుంటోంది. తాజాగా న్యూయార్క్ స్ట్రీట్స్‌లో ఆమె చేసిన ఈ సందడి ఆమె గ్లోబల్ అప్పీల్‌ను మరింత పెంచిందని చెప్పొచ్చు. ఇక ఒకవైపు నటనతో, మరోవైపు ఇలాంటి స్టైలిష్ అప్‌డేట్స్‌తో అలరిస్తున్న ఐశ్వర్య.. రాబోయే సినిమాలతో బాక్సాఫీస్ దగ్గర ఎలాంటి మ్యాజిక్ క్రియేట్ చేస్తుందో చూడాలి.







